విశాలాంధ్ర
వందా వివరాలు
దిన పత్రిక 16 పైసలు

	కౌంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No: 75301 ఉదయం *** Regd No H/V1/47

విశాలాంధ్ర

704783

పంపుటి 23 పంచిక 349 | విజయవాడ 19-3-74 మంగళవారం | 4 పేజీలు 16 పైసలు

రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకరు రాజీనామా

హైదరాబాద్, మార్చి 18

తెలంగాణా ప్రణాళికాభివృద్ధి బోర్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ పి. జగన్నాథరావు నేడు శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి రాజీనామా చేశారు.

ఈ విషయాన్ని స్పీకరు శ్రీ పి. శంగారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

రు. 17.2 కోట్ల లోటుతో తాత్కాలిక బడ్జెట్ సమర్పణ

రు. 128.39 కోట్ల పెట్టుబడితో 74-75 వార్షిక ప్రణాళిక

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

	సవరించబడిన అంచనా 1973-74	బడ్జెట్ అంచనా 1974-75
	(లక్షల రూపాయలలో)	
(ఆ) ప్రారంభ నిల్వ	76 82	-1534 00
(బి) రెవిన్యూ ఖాతాలో ఆదాయం, వ్యయం:		
1. ఆదాయం	41053 89	44878 19
2. వ్యయం	41531 24	43408 20
3. మిగులు (+) లేదా లోటు (-)	(-) 477.53	(+) 1470.49
(సి) రెవిన్యూ వద్దకు వసూలుకాని రాబడులు:		
1) ఆదాయాలు:		
ఎ. పబ్లిక్ మార్కెట్‌రుణాలు	2604 00	3003 00
బి. అర్థిక రుణాలు	14293 00	3030 00
సి. కేంద్ర మంచి రుణాలు	8088.89	6947 43
డి. ఇతర రుణాలు	169 00	135 00
ఇ. డిపాజిట్ల రాబడులేని (నికరం)	2034 23	601 51
ఎఫ్. రుణాల అడ్వాన్సులు	1435 87	1200 28
మొత్తం ఆదాయం	27 313 02	13 887 22
2) చెల్లింపులు		
ఎ. ప్రణాళికా వ్యయం	4278 66	6921 64
బి. ప్రభుత్వరుణం తిరిగి చెల్లింపులు	80.00	1120 77
సి. అర్థిక రుణాలు	14 290 00	4100 00
డి. కేంద్రమంచి రుణాలు	7298 17	3112 60
ఇ. ఇతర రుణాలు	145 29	184 27
ఎఫ్. అప్పులు, అడ్వాన్సులు	2404 17	2260 43
మొత్తం చెల్లింపులు	28494 31	17677 71
(డి) నికరం:	-1181 29	(-) 3190 49
ఇ. మిగులు నిల్వ	(-) 1658.97	(-) 2203.90

హైదరాబాద్, మార్చి 18

ఉభయ శాసనసభలలో నేడు సమర్పించబడిన 1974-75 సంవత్సరపు "ఓట్ ఆన్ అకౌంట్" బడ్జెట్‌లో మొత్తంమీద రు. 17 2 కోట్లు లోటు చూపబడింది.

రెవిన్యూ ఖాతాలో రు 14 71 కోట్లు మిగులుచూపించబడింది. మొత్తం పెట్టుబడి వ్యయాన్ని సరిగ్గా నిర్వహించేటట్లు తీసుకుంటే రు 17 2 కోట్లు లోటు చూపబడింది. 1973-74 సంవత్సరపు రు. 15 82 కోట్ల లోటుతో కలిపితే మొత్తం లోటు రు 33 02 కోట్లకు పెరుగుతుంది.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను నేడు శాసనసభలో అర్థికమంత్రి శ్రీ నూతన రావు ఠాకూర్ దారెడ్డి ప్రతిపాదించారు. శాసనమండలిలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు ప్రతిపాదించారు.

1974-75 సంవత్సరంలో రెవిన్యూ ఆదాయం 443 79 కోట్లు వుంటుందని అంచనా వేయబడింది. 1973-74 సంవత్సర సవరించబడిన బడ్జెట్‌లో రెవిన్యూ ఆదాయం రు. 410 కోట్లు వుంది. పన్నుల ద్వారా వచ్చే రెవిన్యూ ఆదాయం రు 229 95 కోట్లుగా చూపబడింది. 1973-74 సవరించబడిన అంచనాలో ఈ ఆదాయం రు.213 23 కోట్లు వుంది.

వచ్చే సంవత్సరం రెవిన్యూ ఖాతాలో వ్యయం రు 434 93 కోట్లు సవరించబడిన అంచనాల ద్వారా ఈ సంవత్సర వ్యయం రు. 415 31 కోట్లు వుంటుందని అర్థిక మంత్రి తెలియచేశారు.

1974-75 సంవత్సర వార్షిక పెట్టుబడి రు. 136-84 కోట్లు వుంటుంది. ఇందులో ప్రణాళికేతర అంశాలుగా వుంటూవచ్చిన కొన్నింటిని ఈసారి వార్షిక ప్రణాళికలో చేర్చటం జరిగింది. గత సంవత్సరంతో పోల్చి చూసినట్లయితే 1973-74 సంవత్సరపు సవరించబడిన వార్షిక ప్రణాళిక రు 81 28 కోట్లు కాగా 74-75 సంవత్సర వార్షిక ప్రణాళిక రు. 128 39 కోట్లు వుంటుందని అర్థిక మంత్రి తెలిపారు.

ఇరిగేషన్ పథకాలకు 25 శాతం విద్యుత్ పథకాలకు 36 శాతం కేటాయించబడినది. అంటే యీ రెండింటికి మొత్తం వార్షిక ప్రణాళిక పెట్టుబడులో 61 శాతం కేటాయించబడింది.

వ్యవసాయానికి రు 15 35 కోట్లు కేటాయించటం జరిగింది.

అర్థికమంత్రి బాబు మాసాలోచనం వుద్దేశించి సమర్పించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు యిలా వున్నాయి:

ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల వుత్పత్తి యిదివరలో యున్నదూ లేని 80 లక్షల టన్నులకు పైగా వుండాలి.

వ్యవసాయరంగంలో ఎక్కువ ప్రోత్సాహకరంగా వున్న మా ఉద్దేశ్యమే గాని పారిశ్రామిక రంగంలో మాత్రం అంతగా లేదు.

ధరలను అదుపులో పెట్టే ముఖ్య సాధనాలు రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో లేవు కనుక నిరవధికంగా ధరలు పెరిగిపోవటమనేది దేశవ్యాపితంగా అంతేగాక ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న సంఘటన. మొత్తం దేశంతో పోలిస్తే మన రాష్ట్రంలో పెట్టుబడులు ధరలు ధరలు సూచి సంఖ్య తక్కువగానే వున్నది.

ఈ సంవత్సరము ఆశ్చర్యంగా నిర్ణయించిన 6 లక్షల టన్నుల ఆహార ధాన్యాలలో 5 10 లక్షల టన్నులు అన్నదే నేరవేరనున్నది.

కాస్త వర్షపాతపై కంట్రోలు వస్తువులను సరిగ్గా సంసిద్ధి చేసేందుకు రాష్ట్రమంతటా 13000 చౌక ధరల దుకాణాలు యేర్పాటు చేసేందుకు కలెక్టర్లకు ప్రభుత్వం అధికారమివ్వబడింది.

కేంద్ర ఆర్థిక సంపదను ఏ పాడ్డు వల్ల కేంద్రమండి వస్తులకు సహాయక గ్రాంట్ల క్రింద రూ 773 01 కోట్లు అందిస్తుంది.

రుణాల చెల్లింపు నిలకడగల సవరించిన వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ ప్రణాళికలో మనూరే మనూరాలోబాటు రూ 191 20 కోట్ల నికర మిగులుంటుంది.

వ్యవసాయిక వుత్పత్తిని అధికం చేసేందుకు ఎక్కువ దిగుబడినిచ్చే రకాల కార్యక్రమాన్ని 1974 75 లో 22 14 లక్షల హెక్టార్లకు విస్తరించబడుతుంది.

1973-74 లో మన ఎరువుల వినియోగం ఎరువుల గరిష్ట స్థాయిలో వుపయోగించగల మన సామర్థ్యం బట్టి 1974 75 లో ఎరువుల కేటాయింపులు జరగాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము.

పాత పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత యివ్వబడుతూంది. వచ్చే యేడాది అన్నం, జాడేపల్లిగూడెంలో కొత్త పాడి కేంద్రాలను యేర్పాటు చెయ్యాలని నల్గొండ, మెదక్ జిల్లాల్లో వచ్చే పశువుగోదావరిజిల్లాలో మరొకటి కొత్త శీతలకేంద్రాలను యేర్పాటు చెయ్యాలని హైదరాబాద్ కేంద్ర పాడి క్షేత్రములో ఒక మిల్క్ కేంద్రాన్ని యేర్పాటు చెయ్యాలని వుద్దేశ్యము వున్నది.

సత్పక్ష పరిశ్రమ అభివృద్ధికిగాను మత్స్య సంస్థను ఒక దానిని యేర్పాటు చేయబడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

పరిశ్రమలు

రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో యిప్పుడున్న రెండు పారిశ్రామిక సహాయ పథకాలు స్థానే ఒకే సమగ్ర పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం అనుకొంటున్నది. నిధుల సద్వినియోగం ఇక్కడ ఫ్యాక్టరీలకూ భూమి సంపాదించే కార్యక్రమం తృప్తికరంగా కొనసాగుతోంది. సిమెంట్ నిర్మాణకార్యక్రమం 74 75 లో ప్రారంభం కావచ్చు.

కాండూరు అదిలాబాద్ ఎర్రగుంట్ల ఎమెండ్ ప్రాజెక్టులకు 74 75లో ప్రారంభం కావచ్చు.

చేనేత పనివారల స్థితిగతులను మెరుగు పర్చేందుకై అర్థవంతమైన ప్రతిపాదనలను రూపొందించేందుకుగాను అధికారులతోను చేనేత పరిశ్రమ ప్రతినిధులతోను ఒక ప్రత్యేక సంస్థను యేర్పాటుచేయడానికై ప్రభుత్వం నిర్ణయించింది.

నీటి సాగు

నీటిపారు ఎత్తు క్రింద రు 27 50 కోట్లు కేటాయించబడింది.

నాగార్జున సాగర్‌కు రు. 5 కోట్లు యిది కాక రు 10 కోట్లు కేంద్ర సహాయం అవసరంగా అవసరమవుతుంది.

1975 జూన్ నాటికి అదనంగా 61 200 ఎకరాలకు నీటిపారు అభివృద్ధి అవుతుంది.

పోచంపాడు ప్రాజెక్టుకు రు 14 కోట్లు కేటాయించబడింది. 1975 జులై నాటికి 1 5 లక్షల ఎకరాలకు నీటి పారుదల వసతి అభివృద్ధి అవుతుంది.

గోదావరి బ్యారేజీకు రూ 26 లక్షలు కేటాయించారు.

తుంగభద్ర యెగువకాలువ రెండవదశ క్రింద వసతులుగాను రూ 240 లక్షలు కేటాయించబడినవి. గుంటూరు బ్రాంచి కాలువపని పూర్తిచేసే కార్యక్రమం యిపుడు దింపబడింది. మైనర్ అనకట్ట యెగువ కాలువ పనిచేయడానికి వచ్చే యేడాది మరి కొనసాగించబడుతుంది.

వంశధార ప్రాజెక్టుకు రు 80 లక్షలు విజయవాగర్ ప్రాజెక్టు మరమ్మతులకు 60 లక్షలు, పనిపాగిస్తున్న మధ్యరకం పథకాలకు పనిని త్వరితం చేసేందుకై రు 230లక్షలు చిన్నతరహా నీటిపారు పథకాలకు రు 210 లక్షలు కేటాయించ బడినవి.

మధ్యరకం పథకాలకు పనికి కేటాయించిన దానిలో హెచ్చు భాగం, కాండవ

(మిగతా 3 వ పేజీలో)

ఏప్రిల్ 9 న సమ్మె

తమిళనాడు ఎన్. జి ఓల నిర్ణయం

మదురై, మార్చి 18

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ పిలుపు మేరకు ఏప్రిల్ 9 న సమ్మె జరపడానికి తమిళనాడు యన్ జి వో ల యూనియన్ కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

తమ సమ్మె పట్ల సంపూర్ణ వ్యతిరేకతను కలిగివున్నదిగా కార్యాచరణ కమిటీ రాష్ట్రంలోని అన్ని ప్రెస్ యూనియన్లకు విజ్ఞప్తి చేసింది.

దినదినానికి పెరిగిపోతున్న ధరలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమే సమ్మె ప్రధాన లక్ష్యమని కమిటీ ప్రకటించి పోరాడు.

ఫిబ్రవరిలో ఉత్పత్తి

స్థాయి పెరుగుదల

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో

న్యూఢిల్లీ, మార్చి 18

భారీపరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ రంగంలో నడ కొల్పబడిన వివిధ పరిశ్రమలలో గత ఫిబ్రవరి మాసంలో ఉత్పత్తులు పెరిగినట్లు తెలుస్తున్నది.

ఫిబ్రవరిలో రు 42 7 కోట్ల మేరకు ఉత్పత్తిరేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఈ నెలలో 45 కోట్ల మేరకు ఉత్పత్తి జరిగింది.

ఫిబ్రవరిలో పనిరోజులు తక్కువ పని వల్ల ఈ ఉత్పత్తి పెరుగుదల గణనీయమైనదిగా పేర్కొనబడుతోంది.

బుద్ధదేవ్‌బోస్ మృతి

కలకత్తా మార్చి 18

ప్రముఖబెంగాలీ కవి నవలాకారుడు బుద్ధదేవ్‌బోస్ నేటి ఉదయం ఇక్కడ అనారోగ్యతో మరణించారు.

మెదడులోని రక్తనాళాలు అప్పుమూలంగా ఆయన మరణించారు. ఆయన వయసు 64

వర్తమాన బెంగాలీ సాహిత్య రంగంలో బుద్ధదేవ్‌బోస్ లాంటి విశాలాగ్రత్త రచయిత మరొకరు లేరు. ఆయన నవలా "అల్లీం మయా" అన్న అస్పష్ట ఉంది.

ఆయన్ను రాష్ట్రపతి అవార్డుతో ఆయన నవలపై పెట్టిన కేసుపై ఆయనకు కింది కోర్టులో శిక్ష కూడా విధించారు. అయితే హైకోర్టు ఆ శిక్షను ఇటీవలే కొట్టివేసింది.

సంబహ్మణ్యం స్వదేశం రాక

న్యూఢిల్లీ, మార్చి 18

కీన్యాలో దారుణ నష్టాలను కలిగి పారిశ్రామికాభివృద్ధికాలాంత్రిక సుబ్రహ్మణ్యం నేడు తిరిగి వచ్చారు.

పేరుంబొటుపాలెం కేసు విచారణ వాయిదా

హైదరాబాదు మార్చి 18

పేరుంబొట్లపాలెం డిపోకట్ అంతకాండం విషయమై ఏర్పడిన ఏకవ్యక్తి దర్యాప్తు కమిషన్ నేడు పి డబ్ల్యు డి శాఖ కార్యదర్శి శ్రీ గంగోపాధ్యాయను విచారించడాన్ని పోలీసువారు నాటకీయ వాయిదా వేసింది. కోర్టులో దాఖలుచేసిన ఎఫ్.ఐ.ఆర్ నకలు న్యాయవాదులకు వ్యవధి ఇవ్వడానికి కేసును వాయిదా వేశారు.

అవకతవకలపై పి డబ్ల్యు డి మంత్రిగారి తనకు వ్యతిరేకంగా చేసిన ఆరోపణలను పి డబ్లు డి కాంట్రాక్టు మంత్రి శ్రీ పి డి జకరేష్ తాను దాఖలుచేసిన అపీడవిట్‌లో ఖండించారు.

కాంట్రాక్టులివ్వడానికి టెండర్ ఇంజినీరుకు అనుమతి ఇవ్వడం ద్వారా పైలమ మళ్ళించడం ఈ విషయం తనకు తెలియకుండా చేయడానికి ఉద్దేశించి చేసిన పని అని పి జకరేష్ చేసిన ఆరోపణకు ఎటువంటి ఆస్కారమూ లేదని శ్రీ జకరేష్ అన్నారు.

కాగా పబ్లిక్ వర్క్స్ శాఖలో కాంట్రాక్టు పెట్రరిగా 1971 నుండి జూలై 27 నవే ధార్థ వుద్యోగిగా నేను రాజగోపాల్‌రెడ్డి అండ్ కంపెనీ కాంట్రాక్టుముగింపువుత్తర్వు అంతకు మూడు రోజులముందే జరిగిందని ఆయన చెప్పారు.

కాబట్టి నేను ఈ కాంట్రాక్టు రద్దు వ్యవహారం ప్రధాన విషయాలతో సంబంధం కలిగి వున్నదని ఆయన అన్నారు.

ధరల పెరుగుదల ప్రస్తావనలేని బడ్జెట్

కమ్యూనిస్టు నాయకుల విమర్శ

హైదరాబాద్ మార్చి 18

నిండి గింజలు ఎరువుల ధరల పెరుగుదల భూసంస్కరణల అమలువంటి మౌలిక సమస్యలను ఈ బడ్జెటు పరిష్కరించక పోవడం శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు.

బడ్జెట్ కూడికలలో మార్పుతప్ప మౌలిక దృక్పథంలో మార్పులేదని ఆయన అన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు

నిత్యావసర ధరల పెరుగుదలవల్ల ప్రజలు పడుతున్న బాధల విషయమై యీ ప్రసంగంలో ప్రస్తావనలేదు అని శాసనమండలిలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ వై వి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

ఎరువుల డీలర్ కొరతవల్ల బ్లాక్ మార్కెటు వైస్యంవల్ల రైతులు అనేక బాధలకు గురయ్యారు. ఆ ప్రస్తావనలేదు. పట్టణాభివృద్ధి కేంద్రసహాయం ఎంతకి ఉండేది పెట్టడింపు లేదని ఆయన అన్నారు.

శ్రీ పంకా

176 ప్రకటనలే కాని కేటాయింపులు మాత్రంలేవు మాటలకు చేతలకు పొంతన లేదు పేదలపైన పన్ను భారం అని శ్రీ పంకా సత్యనారాయణ(ఇ) పేర్కొన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి

ఈ బడ్జెట్ ప్రజలకు ఉత్సాహం అని శ్రీమతి ఈశ్వరీబాయి (కాంగ్రెస్) అన్నారు.

మధ్యతరగతి పేదిపాయడం కాస్త అని, దుర్బలవర్గాల అభివృద్ధికి మరిన్ని హామీలు కల్పించి ఉంటే బాగుండేదని శ్రీ పాంపల్లి (కాం) అన్నారు.

కృష్ణాజిల్లా విజయవాడలో పేద్దు పట్టణం తరువాత కూడ శ్రీశైలం నీటిపారుదల ప్రాజెక్టుకు సహకరించడం ప్రాజెక్టుకుగా మారుస్తే బోరుబావుల శ్రీ ఆకుల వెంకటరెడ్డి (ఇండి) అన్నారు.

శ్రీ బావయ్య

దరల పెరుగుదలను అరికట్టడానికి ఎలాంటి సూచనలు లేవని శ్రీ జి. బావయ్య (మార్క్సిస్టు పార్టీ) అన్నారు.

రాష్ట్రంలో దరల పెరుగుదలకు ప్రధాన కారణాలలో కొన్ని తప్పించుకొని ప్రయత్నం చేశారని శ్రీ పి రామచంద్రారెడ్డి (యస్ డి. యు) పేర్కొన్నారు.

[illegible] అర్థిక సంక్షోభానికి దారితీస్తుందని యస్ పి. రెడ్డి (తటస్థులు) అన్నారు.

దరల పెరుగుదల, ఆదాయాలు [illegible] వల్ల మధ్యతరగతి ప్రజల జీవితం [illegible] మవుతుందని శ్రీ పింగళాల రామకృష్ణారెడ్డి (టిఆర్పు) అన్నారు.

పాట్నాలో కాల్పులు ఒకనిమృతి : కర్ఫ్యూ

విద్యార్థుల దిగ్బంధనంలో బీహారు శాసనసభ సమావేశం

పాట్నా మార్చి 18

బీహారు శాసన సభను విద్యార్థులు, ప్రజలు ఘెరావ్ చేసిన సందర్భంగా నేడిక్కడ పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మృతిచెందాడు

నగరంలో వందలాది కాల్పులుజరిగాయి నగరంలోని వీధులలో ప్రజా సమూహాలు చెదరగొట్టడానికి పైన్యం దిగింది

నేటి మధ్యాహ్నం 4 గంటలకు పైన్యం వీధులలోకి వచ్చింది

కర్ఫ్యూ

పాట్నానగరంలో నేటి సాయంత్రం నుండి అనుమతివరకు కర్ఫ్యూ విధించారు

నగరంలో వందలాది విద్యార్థులు, యువకులు చుట్టుముట్టి వుండగా బీహార్ శాసనసభ బడ్జెట్ సమావేశం నేడుసమావేశ ఇక్కడ ప్రారంభమైంది

స్పీకర్ శ్రీ హరినాథ్‌మిశ్రా సభ్యులకు స్వాగతం చెప్పి, గవర్నర్‌కు స్వాగతం చెప్పేందుకు వీలుగా సభను వాయిదావేశారు.

సమావేశం ప్రారంభానికి 3 గంటల ముందుగానే హాలులోకి వచ్చిన కాంగ్రెస్ సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు విద్యార్థుల ఘెరావ్ నుండి తప్పించుకునేందుకు వీలు ముందుగానే వచ్చారు

నేటి సమావేశాన్ని ప్రతిపక్ష పార్టీలన్నీ బహిష్కరించాయి

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి భండారే శాసనసభలోనికి ప్రవేశించి అభయ సభల సభ్యులనుద్దేశించి ప్రసంగాన్ని ప్రారంభించారు

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

మధురానుండి బీహార్ శాసనసభకు ఎన్నికైన అబ్దుల్ గఫూర్ నేడు శాసన సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు

శాసనసభలో గాక స్పీకర్ ఛాంబర్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు

పోలీసు లారీఛార్జి

వాష్పవాయువు ప్రయోగం

బీహార్ పనిచాలయం ఎదుట ద్వారం

(మిగతా 3వ పేజీలో)

విద్యార్థుల దిగ్బంధనంలో బీహార్ అసెంబ్లీ సమావేశం

అధిక ధరలవల్ల ఆగ్రహావేశాలనుప్రకటం

ప్రఖ్యాత ఫిల్ము నటి విజయశ్రీ మృతి

మద్రాసు, మార్చి 18

దక్షిణాదిలో ప్రఖ్యాత సినీనటి సుప్రసిద్ధ విజయశ్రీ గతరాత్రి మరణించింది

ఆత్మహత్యకై విషం తీసుకోవడమే అనుమానంతో హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళగా దారిలో మరణించింది.

ఆమె వయసు 21 సంవత్సరాలు. అనేక సహనటులతో కమిత. తెలుగు చిత్రాలలో ఆమె నటించింది.

స్వరణ్ సింగ్ అర్జీర్స్ పయనం

కైరో, మార్చి 18

అధ్యక్షుడు సాదాత్ తన్నుకు అనితర అనంతరం విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు అల్జీర్స్‌కు బయలుదేరి వెళ్ళారు.

రేపు అల్జీర్స్‌లో జరిగే అలీన దేశాల సమావేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ పాల్గొంటారు.

తిరుపతి లడ్డు ధర తగ్గింపుకు విజ్ఞప్తి

తిరుపతి, మార్చి 18

బీహార్ మాజీ గవర్నరు, తిరుపతి దేవస్థాన రక్షణ సంఘం అధ్యక్షులు అయిన శ్రీ అప్పలస్వామి శనివారం అయ్యంగారు తిరుపతి లడ్డు ధరలు యింతకుముందు ధర అయిన రు. 1 6 తగ్గించాలని విజ్ఞప్తి చేశారు

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే ఆహార మండలం

కేంద్రానికి అభ్యంతరం లేదని లోక్‌సభలో షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

దక్షిణాది రాష్ట్రాలమధ్య ఏకాభిప్రాయం జరిగితే అన్నిరాష్ట్రాలను కలిపి ఒకే దక్షిణ ఆహారమండలం ఏర్పాటుచేసుకుంటేఅందుకు కేంద్రం అభ్యంతరం వుండదని కేంద్ర ఒక సూచన చేసినట్లు నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా వ్యవసాయ మంత్రి శ్రీ ఎ ఎ షిండే శ్రీ సి కుంద్రదవ్వన్‌కు సమాధానంగా చెప్పారు.

అటువంటి మండలాన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ కేరళలో ఏర్పాటు చెయ్యబడిన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను రద్దు చేసేటట్లేదని ఆయన చెప్పారు

ఎన్నికలకు ముందు నెలలో ఉత్తర ప్రదేశ్‌కు కేంద్ర ఆహార నిల్వలమండలి గణనీయంగా ఎక్కువ కోటాలు ఎందుకు కేటాయించారని వలువురు చేసిన ప్రశ్నలకు రాజకీయాలు కారణంగా ఆహార కోటాలు పెంచలేదని షిండే చెప్పారు

వెంకటస్వామి కమిటీ సూచించిన జాతీయ ఆహార విధానం పరిశీలించామనీ, అది పార్టీకి కాదనీ శ్రీ జ్యోతిర్మయిబాసు ప్రశ్నకు షిండే సమాధానం చెప్పారు

ఆహార కేటాయింపులపై రాష్ట్రాల డిమాండ్లలో తేడాలు వుండడానికి ఆహార ధాన్యాల కొరత పరిస్థితులు రాష్ట్రాలు కేంద్రం చేసిన అంచనాలలో తేడాలు వుండడమే కారణం అని చెప్పారు.

ఎక్కువగా వాణిజ్యపంటలు పండించే రాష్ట్రాలైన ఎర్నాకులం గార్ మహారాష్ట్ర కేరళలకు కేంద్ర ఆహార నిల్వల నుండి ఎక్కువ సరఫరాలు అందాయని షిండే అంతకుముందే చెప్పారు

ఉత్తరప్రదేశ్‌కు ఆహారధాన్యాలు 114 వేల టన్నులు కేటాయించమని కోరగా 1973 అక్టోబరు, నవంబరులో 2 వేల టన్నులు మరియు 1973 డిసెంబరు 1974 జనవరి ఫిబ్రవరి నెలల్లో కేంద్ర ఆహార ధాన్యాల కేటాయింపులు 51 వేల టన్నులకు పెరిగాయనీ, ఎన్నికలు జరగవలసివుండడమే ఇందుకు కారణమనీ బాబు వివరించారు

నిల్వల నిర్వహణపట్ల ఆ రాష్ట్రంలో జరిగిన ఆహార ధాన్యాల పోకడను బట్టి ఆ రాష్ట్రానికి ఎక్కువ కేటాయించడం జరిగిందని షిండే చెప్పారు ఎన్నికల వలె పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి శ్రీ డి కె బరువా నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు

ఎర్రియన్ అలయంతిమండివచ్చిన దుష్టం క్రూడాయిల్ అమ్మకాన్ని ప్రభుత్వం నిలిపివేసిందని శ్రీ బరువా చెప్పారు

1974 సంవత్సరంలో దేశంలో నూనె ఉత్పత్తి 3 3 లక్షల టన్నులు ఉండగలదని ఆయన చెప్పారు

45 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అవకాశం

1973-74 సంవత్సరం సీజన్‌లో పంచదార ఉత్పత్తి 45 లక్షల టన్నులు వుండగలదని

(మిగతా 3 వ పేజీలో)

గృహనిర్మాణ విడి భాగాల ఫ్యాక్టరీ

పరిశీలనలో ఉన్నట్లు లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 18

ఇండ్ల విడి భాగాలను తయారు చేసే ఫ్యాక్టరీని మహారాష్ట్ర ప్రభుత్వంలో కలిసి నిర్మించాలన్న హిందుస్థాన్ హౌసింగ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను ప్రణాళికా సంఘం పరిశీలిస్తోందని గృహనిర్మాణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

రు 2 6 కోట్లు అర్పుతో ఫ్యాక్టరీని బొంబాయిలో నిర్మిస్తారు

సూచన ప్రస్తావన

భారత సోవియట్ 15 సంవత్సర సహకార ఒప్పందంలో సోవియట్ సూచన సరఫరా చేస్తుందన్న ప్రస్తావన లేదని పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి శ్రీ డి కె బరువా తెలిపారు

బొంబాయి హైస్కూల్ 3వ పారలో సూచనలభ్యం

రాజ్యసభలో శ్రీ బారువా వెలడి

న్యూఢిల్లీ మార్చి 18

బొంబాయి సముద్ర తీరంలోని హైస్కూల్ మూడవ పారలో సూచన కనబడినట్లు నేడు రాజ్యసభలో పెట్రోలియం మంత్రి శ్రీ డి కె బరువా చెప్పారు

మూడవ పారలో అనుకున్న దానికంటే తక్కువ లోతులోనే సూచన కనబడినట్లు, సూచన అభివృద్ధి అవడం అనేది అదృష్టానికి సంబంధించిన అంశమనీ మనకు ఆ అదృష్టం కలుగుతుందని తాను ఆశిస్తున్నట్లు బొబ్బాయ్ ఛినాయ్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు

అక్కడ అభివృద్ధి సూచన చాలా బాగుందనీ యింతవరకు అందిన వివేదికలు అనుకూలంగానే వున్నాయనీ చెప్పారు

శ్రీ వి డి దేశ్‌పాండే తదితర సభ్యులు బరువాకు అభినందనలు తెలిపారు బరువా వారికి సమాధానం గా, తాను యింకా పాగార్ సమ్రాట్ ను సందర్శించలేదని చెప్పారు

బొంబాయి హైస్కూల్ వద్దనే సూచన

దాని 2000 మీటర్ల లోతు త్రవ్వుతుండగానే, వారికి సున్నపురాయి మూడవపొర కనబడిందనీ అక్కడకూడా సూచన కలదని పెట్రోలియం మంత్రిత్వశాఖ ప్రతినిధి పత్రికల వారితో చెప్పారు

962 మీటర్ల లోతు త్రవ్వగానే మొదటి సారి సూచన కనిపించనీ తర్వాత 1400 మీటర్ల లోతున, యిన్నుడు 1800 మీటర్ల లోతున త్రవ్వకం సాగిందగా సూచన అభివృద్ధి నట్లు చెప్పారు త్రవ్వకం ఎనిమిదు నిర్ణయించబడిన మేరకు 2000 మీటర్లు వరకు పూర్తి చెయ్యబడుతుందని అన్నారు

హైడ్రోజెనేషన్ పద్ధతి ద్వారా బొగ్గు నుండి డీజిలు కాలర్చిన రసాయనిక ద్రవ్యాన్ని సూచనను అభివృద్ధి పరచేందుకు ఇతర ఆస్పాలలోని బొగ్గులో సెంట్రల్ ఫ్యూయల్ ఇన్‌స్టిట్యూట్ (జి యల్ గోరా) మౌలిక పరిశోధనలు కొనసాగిస్తున్నట్లు

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ ఆనందనామ సంవత్సర తెలుగు ఉగాదికి

కోప్ ఫాబ్రిక్స్ శుభాకాంక్షలు!

చేనేత వస్త్రాలపై రిబేటు

10% ప్రత్యేక రిబేటు

ప్రభుత్వము వారిచే అనుమతింపబడినది మార్చి 19 వ తేదీనుండి 23 వ తేదీ వరకు 5 రోజులు మాత్రమే! మా అన్ని విక్రయశాలల్లోను, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల విక్రయ శాలల్లోనూ యీ రిబేటు యివ్వబడును

(సం) జి సూర్యం, మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్ర చేనేత సహకారసంఘం లిమిటెడ్ విజయవాడ

విశాలాంధ్ర

1974 మార్చి 19 మంగళవారం

గోధుమ టోకువ్యాపారం

మరిన్ని ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన చర్చలలో రెండు ప్రమాదకర ధోరణులు బాహాటంగా వ్యక్తమయ్యాయి. రానున్న రబీ కాలంలో గోధుమ టోకు వ్యాపారానికి స్వస్తి చెప్పాలని కొంతమంది ముఖ్యమంత్రులు వాదించగా, మరికొంత మంది గోధుమ నియంత్రణ సంబంధించి వ్యవసాయ ధరల కమిషన్ సిఫారుసులకన్నా ధరలు పెంచాలని కోరారు. మొత్తం సమస్యను చివరకు కేంద్రానికి వదిలినట్టుగా వ్యవసాయశాఖ మంత్రి ఫక్రుద్దీన్ తెలిపారు.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ అసమగ్రంగా చర్చ జరిపినట్లు కొద్దిరోజులలో తమ నిర్ణయం తెలుపనున్నట్లు తెలుస్తున్నది.

ఆహార విధానంలో గత రెండు నెలలుగా ప్రభుత్వం, హోర్డర్లు, మధ్య దళారులకు లొంగిపోతూ ఒకటి తరువాత మరొకటి తిరోగమన చర్యలు తీసుకుంటున్నది. ముతక ధాన్యాల రవాణాపై అమలులోఉన్న అన్ని ఆంక్షలను రద్దుచేశారు. అంతకుముందు బియ్యం టోకు వ్యాపారం వ్యాధీనం చేసుకోవటంలో విఫలమయింది. ఆహార ధాన్యాల సేకరణ లక్ష్యాలను ఆచరణకు మధ్య అగాధం పూడ్చలేనంతగా ఉన్నది. ప్రభుత్వ పంపిణీవ్యవస్థ పూర్తిగా విఫలమయి, దొంగ వ్యాపారస్తులు, అధిక లాభాపేక్షాపరుల విపరీతాలకు ప్రజలను వదలివేయటం జరిగింది

ఇది ఇలాఉండగా ప్రస్తుతం రాబి కాలంలో గోధుమ స్టేట్ ధర రూ. 76 నుండి రు 96 పెంచవలసిందిగా ఇప్పటికే వ్యవసాయ ధరల కమిషన్ కోరి ఉంది వారం రోజుల క్రితం సమావేశమయిన జాతీయ ఆహార సలహా కౌన్సిల్ ఇప్పుడు, సేకరణ ధర విడుదల ధర 10 శాతం పెంచాలనే సూచనపై సుముఖంగా ఉన్నట్టు వార్తలు గతంలోనే వచ్చాయి.

వీటన్నిటి విషమ ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించేందుకే భయానకంగా ఉంటున్నాయి

గతంలో అనుకున్నట్టు ఆహారధాన్యాల మొత్తం ఉత్పత్తి 11 కోట్ల 50 లక్షల టన్నులు ఉండదు ఏ విధంగా అంచనా వేసినా 10 కోట్ల 7 లక్షలకు మించి ఉండదని పరిశీలకులు అంటున్నారు. దేశ జనాభా సంవత్సరానికి 2.5 శాతం పెరుగుదల ఉండగా ఈ సంవత్సరం ఉత్పత్తి 1970-71 స్థాయిలో ఉండటమే కాకుండా ఘనం ఎదురోకనున్న ఆధారధాన్యాలకొరతను ఊహించి ప్రభుత్వం పంపిణీవ్యవస్థ లేకపోయినట్లయితే ప్రజలలో తిండి గింజలకై హాహాకారాలు మిన్నంటే ప్రమాదం ఉంది ఇప్పటికే అనేక రాష్ట్రాలలో ఉత్పత్తిలేని ఘటనలకు దీనికి సాక్ష్యం సేకరణ ధరలే పెంచితే చౌక డిపోలద్వారా అమ్మే గోధుమ ధరలు పెంచాలి లేదా సబ్సిడీనైనా పెంచాలి సబ్సిడీ పెంచటమంటే లోటు ఆర్థిక విధానానికి దారితీయటమే, ఆహార రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తిరోగమన పంథా పట్ల చివరకు ప్రణాళిక సంఘంలో సైతం ప్రాతికూల్యత వ్యక్తమవుతున్నట్టు తెలుస్తున్నది ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలూ ముఖ్యంగా ముతకధాన్యాల రవాణాపై ఆంక్షలను రద్దుచేస్తూ తీసుకున్న నిర్ణయం ప్రణాళికా సంఘానికి తెలియదు

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయటం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా వ్యవసాయదారులకు అవసరమయిన ఎరువులు, ఆయిల్ వగైరా అందించటం ద్వారానే తీరున్న గందరగోళం, అస్తవ్యస్త విధానాలవల్ల ఏర్పడిన అసంతృప్తి నుండి బయటపడగలం

ఫుడ్ కార్పొరేషన్ సరఫరాలు తగ్గుదల

శ్రీశైలం ప్రాజెక్టు ఏరియా జనాభా మర్యాద పరిస్థితి

శ్రీశైలం (విశాలాంధ్ర), మార్చి 17

మొత్తం 4,500 జనాభా (నిజానికి జనాభా 5,000, కేటగిరీ వస్త్రాలు జనాభా 1500) గల శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ కాలువ ఫుడ్ కార్పొరేషన్ నుండి వస్త్రాలు ఆహారధాన్యాల సరఫరా నెలలకు తగ్గిపోతున్నది.

గత రెండు మూడు సంవత్సరాలనుండి ఫుడ్ కార్పొరేషన్ నుండి వస్త్రాలు లాటివో వాటి పైన్ బట్టలు బ్యాంకులు తెప్పించటానికి నిధులు కేటాయిస్తూ వస్తుంటే వాటి సరఫరా మాత్రం తగ్గిపోతూ వస్తోంది. కారణం రాయలసీమ ఫుడ్ కార్పొరేషన్ వారి సరఫరా తగ్గిపోవటం వల్ల వస్త్రాలు సరఫరా చేయలేకపోవటమే అని తెలుస్తోంది.

ఇటీవల కొద్దిరోజులకిందట ఎర్రగుడిపాడు గ్రామంలో ఆదివాసీ కుటుంబాలు ఆకలి చావులకు గురయ్యారని పత్రికలలో వచ్చిన వార్తలను గమనించి ఆదివాసీ కుటుంబాలకు ఆహారధాన్యాలు సరఫరా చేయవలసిందిగా ఆదివాసీ సంఘం నాయకులు ఆదివాసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం లక్ష్మీదేవి అన్నారు

నెల్లూరుజిల్లా పరిషత్ సిటింగ్ హాలులో జరిగిన కలెక్టరు శ్రీ ఓబయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఆమె అలా అన్నారు

కలెక్టరు శ్రీ ఓబయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లోని యీ శాఖకు నిధులకు ఉన్న లక్షలు విడుదలయినా చేసారని ఇకముందు విధిగా గిరిజనులకు సరఫరా చేయవలసిందిగా ఆదేశించారని చెప్పారు.

శ్రీమతి రేణుక దేవయంతి ప్రీం పాలిటెక్నిక్ కాలేజి నెల్లూరులని, రిజిస్టర్ హోంలోని పిల్లలకు గ్రాండ్లు పెంచాలని కోరారు.

యూనియన్ బ్యాంకు సహాయం

నిరాశ్రయులైన శ్రీలంక 9 మందికి ఒక్కొక్కరికి రు. 125 చొప్పున కొ-ఆపరేటివ్ శాఖద్వారా యివ్వగా, యూనియన్ బ్యాంకువారు రు. 675 యివ్వటానికి అంగీకరించినందున యూనియన్ బ్యాంకు తరపున రు 500 చొప్పున మరియాదు కలెక్టరు మంత్రి తరపున పెట్టారు.

లయన్స్ క్లబ్ సభ

ఈ మధ్యనే బదిలీ అయి వచ్చిన డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ గా ఎన్నికయిన శ్రీ పంచర్ల వందన్నారు నెల్లూరు లయన్స్ క్లబ్ వారు ఈనెల 5వ తేదీన శ్రీ యల్ డి. నాయుడు అధ్యక్షతన సభ జరిపారు. శ్రీ యస్ తమ్మారెడ్డి కార్యదర్శి రిపోర్టు చదివారు

శ్రీ ఎ. శ్రీనివాసులు తమకిచ్చిన మాట్లాడిన తర్వాత శ్రీ మదుసూదన్ రావు అధికారిగా కృతజ్ఞత తెలిపారు. శ్రీ ఎం నుల్లి రామయ్య వందనసమర్పణ చేశారు. (వి.వి.)

ఆదిలాబాదుజిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

ఆదిలాబాదు, మార్చి 18

ఆదిలాబాదు జిల్లాలో ఇప్పటికి 4377 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించబడింది

ఇందులో 1750 ఆదివాసీ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కొండపల్లి గోపాలరావు వ్యక్తుల పరిచయం చేర్పించడంజరిగింది ఈ జిల్లా కోటా సదివేశ మిగిలా సభ్యత్వం చేర్పించటానికి కృషిచేయనుగా జరుగుతున్నది.

కుటుంబ నియంత్రణపై శిక్షణ

నెల్లూరు మార్చి 17

నెల్లూరు జిల్లా కుటుంబనియంత్రణ సంస్థ ఆధ్వర్యాన జిల్లాలో పని చేస్తున్న శ్రీలంక సంక్షేమ శాఖకు చెందిన ఎన్నికయిన అధికారులకు ఐదురోజుల కుటుంబ నియంత్రణపై శిక్షణ యివ్వబడింది

(శ్రీమతి సి హెచ్ జానకీదేవి (జిల్లా శ్రీ సంక్షేమ శాఖాధికారిణి) అధ్యక్షత వహించారు (శ్రీయుతులు కడిమి సూర్యనారాయణ (సా మూ వా శ విద్య సమాచారాధికారి) డి సుబ్బు (జిల్లా విస్తరణ విద్యాధికారి) ఎస్ శ్రీనివాసమూర్తి (జిల్లా ఆరోగ్య విద్యాధికారి) తిరుపతి ఎ యాదేవమ్మ జిల్లా విస్తరణ విద్యాధికారిణి) కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ అంశాలు చర్చించి ఆ కార్యక్రమ వ్యాప్తికి తోడ్పడ వలసిందిగా కోరారు

(శ్రీమతి ఎ కాంతమ్మ విస్తరణాధికారిణి అన్నారు) తమకు సహకరించిన గానిచారు

అన్వర్ సాదత్ స్వరణ్ సింగ్ చర్చలు

పశ్చిమాసియా, ఉపఖండ సమస్యలపై

కైరో, మార్చి 17

[illegible] విదేశాంగమంత్రులు సమావేశం కావటం [illegible] తొలిరోజు సమావేశాలు జరిగి పరిస్థితి అన్వేషించారు. ఈ సమావేశాలు [illegible] కొనసాగుతున్నాయి.

పశ్చిమాసియా, భారత ఉపఖండం, అంతర్జాతీయ పరిస్థితులపై సమావేశం ఒక గంటసేపు జరిగినట్లు తెలుస్తోంది.

అంతకుముందు, స్వరణ్‌సింగ్ ఈజిప్టు విదేశాంగమంత్రి ఇస్మాయిల్ ఫహ్మీతో అరేబియా విదేశాంగమంత్రుల సమావేశంపై సమావేశంలోపాల్గొనేందుకై ఆల్జీరియా బయల్దేరి అన్నారు.

పశ్చిమాసియా సమస్యపై ఈ రోజు ఇరువురు విదేశాంగమంత్రులు సమావేశం కావటం ఇదే మొదటిసారి. ఇరువురు మధ్య ఇటీవల ఉత్తరాలు రాసుకున్నారు.

ఇస్రాయిల్ ఆక్రమించిన అరబ్బు భూభాగాలను ఖాళీ చేయాలనీ పాలస్తీనా ప్రజల పట్ల న్యాయం పట్టుకలిగి వ్యవహరించాలనీ, పై సమస్యలను పరిష్కరించక పోతే పరిస్థితి అందోళనకరంగానే వుండటం ఖాయమని అన్నారు.

సక్రమంగా లేని విద్యుత్ సరఫరా; ఎండిపోతున్న పైర్లు

దేవరకొండ తాలూకాలో

దేవరకొండ, మార్చి 16

దేవరకొండ తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా లేకపోవడం ఎండిపోయి రైతాంగం అందోళన చెందుతున్నారు

వ్యవసాయానికి వాడుకోవలసిన విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా లేకపోవడం వల్ల అనేక గ్రామాలలో మోటార్లు కాలిపోతున్నాయి. ఎంతో పెట్టుబడి పెట్టి కాయకష్టం, చేసి పెట్టిన పైర్లు ఎండిపోతున్నాయని రైతాంగానికి తీరని నష్టం కలిగిస్తున్నారు గత వారం సంవత్సరాల నుండి దేవరకొండ తాలూకాలో కరువు ఎదురవటంతో కరువు పరిస్థితి ఏర్పడటంతోపాటు గత నాలుగు సంవత్సరాలుండి పేదలకిచ్చిన రెవెన్యూ తక్కావీ బకాయిలు సహకార సంఘాలు రూపొందించిన బ్యాంకులు వసూలుకై ఎడతెగని యిచ్చిన వత్తిళ్ళకు విరుద్ధంగా పనుకున్నవి ఈ సంవత్సరం ఇంకో అంతో వర్షంలేక వ్యవసాయపనుల్లో నీరు పుండడంవల్ల రైతు ఎంతో ఆశతో అప్పులు చేసి వ్యవసాయపనులు నిర్వహిస్తున్నా విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేనందు వల్ల మోటార్లు తగులబడిపోతున్నాయి పరిస్థితి ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు

పైగా మినిమమ్ చార్జీని చెల్లించి ఉపయోగించిన విద్యుత్ కు 50 శాతం నుండి రు 60 వరకు పెంచారు

ప్రతి యూనిట్‌కు అదనంగా వాడిన దానికి రెట్టు పైసలు యివ్వవలసి రావటం ప్రభుత్వం రద్దు చేసింది.

మీటరు తీసివేయడానికి రు 125 నుండి రు 180 వరకు వసూలు చేస్తున్నారు.

పేదకోరు కనీసం అయినా ఆదుకోవటం పెట్టుబడిగల రైతులు దీనికి అయినా, కరోసిన్ అయినా దొరకక బ్లాక్ మార్కెట్టులో తీసుకురావలసి వచ్చి బాగా యిబ్బందికి గురవుతున్నారు.

దేవరకొండ తాలూకాలో రెండు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుచ్ఛక్తి సప్లయి అవుతున్నది. కొండపల్లిపల్లి సబ్‌స్టేషన్ నుండి కరోతాల విద్యుచ్ఛక్తి సప్లయి లేకపోవడం వల్ల పొలాలు అరిపోయి రైతాంగం చాలా అందోళన పడ్డారు. ఇబ్రహీం పట్టణం సబ్‌స్టేషన్ నుండి దేవరకొండ వల్లకాడు ఏ మాత్రం బాగులేదు కనుక్కూగూడెం ప్రాంతంలో వందలాది మోటార్లు క్రింద మన్న పరిస్థితి ఎండిపోతున్నాయి ఒకవైపున ఎరువులు దొరకక బ్లాక్‌మార్కెట్టులో రు.200 ఒక బస్తా యూరియా కొన్నప్పటికీ చేసి పోలాలలో వాడటం ఎడ్లుచచ్చి సప్లయి లేకపోవడంవల్ల రైతాంగం చాలా అందోళన చెందుతున్నారు

కనుక ప్రభుత్వం వెంటనే విద్యుచ్ఛక్తి అధికారులు పైరులు ఎండిపోకుండ కనీసం ఏప్రిల్ 15 వ తేదీ వరకైనా విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెంచుల కివ్వబడిన భూముల అయోమయ పరిస్థితి

అచ్చంపేట తాలూకాలో

అచ్చంపేట, మార్చి 18

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో అభ్యాయపల్లి చెన్నంపల్లి దాతాం, పద్మన్నపల్లి గ్రామాలలో 90 మంది చెంచులకు సుమారు పర్టిసిటీ అవ్వబడం జరిగిందనీ అట్టిభూములను కొనబడలేదనీ వ్యాపారం చేయటంలేదనీ అట్టి భూములు కాజేసి అమ్మబడుతున్నట్టుగా తెలుసుకున్నట్టు కాజేసి అమ్మబడుతున్నట్టుగా చెప్తున్నారనీ ఈ నెల 10 వ జిల్లా కలెక్టరుగారు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం శ్రీనివాస్ లక్ష్మీ నరసిం మొదలగు వారికి వివరించారు

ఇంకా హరిజన వడ్డెర ఎరుకల అందాడీ కుటుంబాలు తాలూకాలం నుండి తిప్పుతూ పొగుచేసుకుంటున్న భూములకుకూడా ఎట్లాగా మంజూరు కాలేదని వాపు తెలిపారు.

గట్టు తుమ్మెన గ్రామ ఎంపాయిస్ వర్కర్స్ సమావేశాలు జరుపబడలేదని సందర్భాలు దృష్టిలోపెట్టి యోగం చేస్తున్నారనీ తీరువసను తొలగించబడనందుగా ప్రజలు కోరినట్టుగా ఎంపాయిస్ అధికారులు పట్టిచ్చి తీసుకోలేదని చెప్పారు

ఈ సమస్యలన్నిటిని పరిష్కరించవలసిందిగా కార్యకర్తలు తీసుకురావలసిన కలెక్టరు హామీ ఇచ్చారు.

జయ్యారం కమ్యూనిస్టుశాఖ జనరల్ బాడీ

జయ్యారం మార్చి 11

మహబూబాబాదు తాలూకా జయ్యారంలో యీనెల 8 వ తేదీన కమ్యూనిస్టుశాఖ వర్షపు సభ్య సమావేశం జరిగింది శ్రీ శ్రీ విశ్వ మయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు

శ్రీ ఏలిగి నర్సయ్య జిల్లా సమావేశంపై రిపోర్టు యిచ్చారు

తిన్నాత బంధరాయి భూములు పేదలకు ఎంచి పట్టాలు యివ్వకపోవడంగాను, ఇళ్ళ స్థలాలు సమాలు చేస్తుండగా కాలాపూర్ అయిన శ్రీ వెద్ది నారాయణపై చేయి చేసు తున్న మాస్కిస్టులు గూండా పని జరగకపై తీసుకోవలసిందిగాను తీర్మానించింది.

పోటీ రేడియో కేంద్రం విషయమై వాజ్‌పాయ్ ఖండన

గయ మార్చి 17

ఆకాశవాణికి పోటీగా దేశంలో జనరంజక రేడియో కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారని వచ్చిన వార్తలను జనసంఘ్ నాయకులు శ్రీ ఎ బి వాజ్‌పాయ్ నేడు విరాకరించారు

అయితే అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఆకాశవాణిని తన ప్రచారానికి వినియోగించుకొంటే జనసంఘ్ దానికి అంతరాయం కల్గించడానికి ప్రయత్నిస్తుం దని అన్నారు.

ఇ.ఎస్.ఐ. ఆస్పత్రిలో మందులు వాస్తి

హార్కాపురం, మార్చి 18

14 వందల మంది కి ఇ. యస్. ఐ. కార్డులున్న హార్కాపురం ఆసుపత్రిలో మందులు నూట అయిదు రూపాయలకు తగ్గి పరిస్థితి ఏర్పడటంవల్ల కార్మికులకు బాగా యిబ్బంది కలుగుతున్నది. ఎలా కనీ పరీక్షలలోపే ఎక్కువ కార్మికులకు తగులుతున్నది. వారికి సరియైన చికిత్సకు మందులు అందటం లేదు

కార్మిక సంఘం నాయకులు మందులు ఒక లేఖ వర్కర్స్ శ్రీ ఆర్. రంగయ్య కోరుతున్నారు.

అహమ్మదాబాద్

(1 వ పేజీ తరువాయి)

రేసులు పెట్టిన వారి ఒత్తిడి వలన రేసుల పరిస్థితిని బట్టి పరిశీలన జరుగుతుందనికూడా ఆయన తెలిపారు.

గవర్నరు శ్రీ కె. కె. విశ్వనాథన్ అధ్యక్షతన రాజభవన్‌లో జరిగిన సమావేశంలో రెండవ మండి విశ్వవిద్యాలయాలు, కళాశాలలు తెరచేందుకు అన్ని విశ్వవిద్యాలయాల పైన దాన్నరద్దు ఆంక్షలు రాలేదు.

విద్యార్థులను కళాశాలలను వాళ్ళు అక్కడ హాజరు కావలసిందిగా విద్యార్థి సంఘ నాయకులు నిర్మాణ సమితి విజ్ఞప్తి చేసింది. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగాను, చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గం రాజీనామాకు, శాసనసభ రద్దుకోసం జరిగిన ఆందోళనకు నవనిర్మాణ సమితి నాయకత్వం వహించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వ ఉత్తరువుల మేరకు అరెస్టు చేయబడిన జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు విడుదలయినట్లు వారు విడుదలచేశారు. పోలీసులు చేసినట్లు స్పష్టమైన ఆధారాలున్నవారిపై మిసా మీగతిన వారందరిపైన కేసులు ఉపసంహరించారు

ఈ సందర్భంగానే పండితేటు నాయకుడు మొరార్జీదేశాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ గాంధీ భద్రతల నిర్వహణలో ప్రభుత్వంలో సహకరించవలసిందిగా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు

పరిస్థితిని అదుపులో పెట్టేందుకు కనీస బలాన్ని ఉపయోగించడం న్యాయవ్యవస్థకు సరి అలా కన్యుకపోతే పౌర ప్రభుత్వం ఎదీ పని చెయ్యలేదని ఆయన అన్నారు.

ఖమ్మంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ డిమాండ్

కొత్తగూడెం, మార్చి 18

ఖమ్మంలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని నెలకొల్పాలని, అన్ని జిల్లాకా కేంద్రాల లోనూ డిగ్రీ కళాశాలను నెలకొల్పాలని ఈనెల 16 వ తేదీన ఇక్కడ జరిగిన జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ డిమాండ్ చేసింది

యూనివర్సిటీ యాజమాన్యంలో విద్యార్థుల కు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రైవేట్ కళాశాలలో దోపిడిని రద్దు చేయాలని, స్థితి ప్రాథమికోన్నత విద్య నిర్బంధ విద్యాన్ని ప్రవేశ పెట్టాలని, 18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కు ఇవ్వాలని మహాసభ డిమాండ్ చేసింది

మహాసభకు అధ్యక్ష వర్గంగా టి రవి తమూడు యస్ వెంకటేశ్వర్లు ఏ. జ్యోతి కాదేరు సాంస్కృతిక సంఘానికి యస్ కె మౌలాలి, అప్పారావు సి లింగారావు, సైదాబీ బిన్‌లను మహాసభ ఎన్నుకుంది

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు మహాసభను ప్రారంభించారు

శాస్త్రీయ విద్యా విధానం ప్రాముఖ్యతను శ్రీ ఎ గురువరాదరావు శ్రీ టి. వి రావు వివరించారు.

మహాసభకు జిల్లాలోని అన్ని తాలూకాల నుండి 145 మంది ప్రతినిధులు హాజరయ్యారు వీరిలో 13 మంది విద్యార్థినులు కూడా వున్నారు.

శ్రీ బావిరెడ్డి వెంకటేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై ఉత్సాహంగా 15 మంది పాల్గొన్నారు

శ్రీ బావిరెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా ఎ జ్యోతి కాదేరి టి సైదాబీన్ ఉపాధ్యక్షులుగా, శ్రీ వెద్ది వెంకటేశ్వర్లు కార్యదర్శిగా యం రామారావు పి లింగారావు సహాయ కార్యదర్శులుగా కోరాడిరాగి శ్రీ కె వాసేశ్వరరావు మరో 6 మందితో కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకుంది

పోర్చుగల్‌లో తిరుగుబాటుదార్ల అరెస్టు

విన్నస్ మార్చి 17

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తిరుగుబాటు జరిపిన కొంతమంది సైన్యాధికారులను అరెస్టుచేశామని పోర్చుగీసు అధికార ప్రతినిధి నెడిక్కాడ వెల్లడించారు

వారిని మిలిటరీ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు

మఖూమ్ భవన్‌కు రు. 200 విరాళం

విశాఖపట్నం మార్చి 18

విశాఖపట్నంజిల్లా చింతపల్లి సమితి ఏరియా గిరిజనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ వన సిల కృష్ణారావు, నుద్దూరు కనక విరిగి రు. 200 వసూలిచారు (వి.వి)

ఇంధనం పొదుపుకు ఉచితంగా జీపుల పరీక్ష

విజయవాడ, మార్చి 18

పెట్రోలియం పొదుపు చేయడంకు మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీవారు యీనెల 19 20 తేదీలలో స్థానిక గాంధీపాటి గా రోడ్లో తీసుకొస్తుంటిని ఉచితంగా ఏర్పాటు చేస్తున్నారు.

ప్రతిజీపును 45 నిమిషాలపాటు వివిధ పార్టులను పరీక్ష చేస్తారు. ఇంధనం పొదుపు చేయటానికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తారు. మూడు వేలల్లోగా జీపు యజమానులు యీ చర్యలు కనుగుణంగా మరమ్మత్తు చేయించుకోవాలి. ఆ పందిరిగా లేదా పైన ఏది కావాలి, స్పేర్‌పార్ట్స్ మీద 7½ శాతం రిబేట్ యిస్తారు

కోస్తాజిల్లాల్లోని ఏ ప్రాంతానికి చెందిన జీపునైనా పరీక్ష చేస్తారు. ఈ విధంగా భారత దేశంలో 26 కేంద్రాలలో పరీక్ష చేస్తారు. హైదరాబాద్‌లో యిటీవల పూర్తిచేశారు.

ఈవిధంగా జీపులను పరీక్ష చేయించటం వలనఅదనంగా పెట్రోలు మూడు, నాలుగు శాతం మేరకు పొదుపు అవుతున్నట్టు ఒక సర్వేలో తేలింది.

వేడిక్కడ ప్రతికా విలేకరులకు మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ రీజనల్ సేల్స్ మానేజర్ శ్రీ వి. జి. ఎం పట్టాభి, గారాపాటి గ్యారేజ్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు శ్రీ జి. వాణీప్రసాద్, శ్రీ జి గంగాధరరావు, శ్రీ పి జైరామ్ నాయుడులు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు

లోక్‌సభలో మంత్రి వెలడి

న్యూఢిల్లీ మార్చి 18

1974 లో మూడు లేక నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేసే అవకాశం కలదని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ పి సింహ తెలియచేశారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు పైజాబాద్ కాన్పూరులో స్థాపించ దలచినట్లు తెలిపినదని, జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి, కర్ణాటక ప్రభుత్వం ధార్వాడ్‌లో మరొకటి స్థాపించ నున్నట్లు తెలిపారు

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా

గత కొద్దిరోజులనుండి బొగ్గుసరఫరా పరిస్థితి తగ్గడం వున్నప్పటికి పెద్ద విద్యుత్ కేంద్రాలపరి బొగ్గుకొరతతో మూతపడలేదని నేడు రాజ్యసభలో ఉక్కు గనులశాఖమంత్రి శ్రీ కె డి మాలవ్యా తెలియచేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కార్యాలయపరి తికిరుకు ప్రశ్నేపెట్టిన సూరవరపు తిమ్మారెడ్డి సమాధానం చెబుతూ కొన్ని రాష్ట్రాల్లో విద్యుత్‌కోత విధించకతప్పదని అది బొగ్గు కొరత వలన కాదని అన్నారు.

రైల్వేల్లో పారిశ్రామిక సంబంధాలు పరిగా లేకపోయినప్పటికి విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

వ్యాగన్ల సరికొత్త ఆర్ డి పి. జనరల్ మానేజర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రకటిస్తూ విజయవాడలోని ప్రస్తుత బస్ స్టాండును వేరే ప్రాంతానికి మార్చవున్నట్లు వెల్లడించారు

ప్రస్తుతబస్‌స్టాండువలనవేలాదిమంది విజయవాడ వస్తే 650 బస్సులు స్టాండులోకి రావటం వలన కాలం ఇరుకనిం స్థానాలవ ఆర్. టి. సి. రు. 1 కోటి నష్టపోతున్నదన్నారు.

రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ తమ్మలూరి వెంకట్రావు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ నిన్నమనేని కోటేశ్వరరావుల నేతృత్వ సలహాసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. విజయవాడ-చిలకలపూడి, విజయవాడ - రాజమండ్రి నూనె ఎస్ప్రెస్ రోడ్లను ప్రారంభించడానికి సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ రీజినల్ అయిదు, స్పేర్ పార్ట్స్ దరలు పెరిగినందున ఆర్. టి. సి. పై సంవత్సరానికి అదనంగా రెండున్నర కోట్ల భారం పడిందన్నారు.

రాష్ట్ర రవాణాశాఖ దీనిని సరిదిద్దుతున్నదని ఆయన వెల్లడించారు. కనీస అవసరాలు కల్గించే కార్యక్రమం కింద ప్రతి 10 కిలోమీటర్లకు ప్రజలకు అందుబాటులో నిర్మించబడుతున్నట్లు వెల్లడించారు

ఆస్పత్రుల సమస్య నిర్వహణకు అతికంగా కోర్చవలసిన కార్యక్రమాలు అవసరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

సర్వేసుమతు ప్రారంభించిన రవాణాశాఖ మంత్రి శ్రీ వొక్కాలరావు ప్రసంగిస్తూ ఆర్ టి సి జాతీయకరణ అమ్మకాలను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు.

కార్మికులు, అధికారులు దీనిని గుర్తించి కలసికట్టుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు

ఐదుమైళ్ళ దూరంలో ఆర్. టి సి బస్సు కూలికి నిదంగా సర్వేసుమతు నిర్వహించాలని ప్రస్తుతిస్తూ ఉత్పత్తి పెంచటానికి ప్రయత్నించవలసిందిగా ఆయన వెల్లడించారు

జాతీయకరణను వ్యతిరేకించే జాతికి తీవ్రంగా విమర్శించారు. దళారుల పెత్తనాన్ని ప్రస్తావిస్తూ ఉత్పత్తి పెంచటానికి మీద అడుగు లేకుండా దళారుతనాన్ని అరికట్టమని ఆయన అన్నారు

విజయవాడలో ఆర్. టి. సి కార్మికులకు మూడు నెలల గృహాలు, ఒక పెద్ద హాస్పిటల్ నిర్మించబడానికి నిధులు కేటాయించామన్నారు

వ్యాగన్ల సరికొత్త ఆర్ డి పి. జనరల్ మానేజర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రకటిస్తూ విజయవాడలోని ప్రస్తుత బస్ స్టాండును వేరే ప్రాంతానికి మార్చవున్నట్లు వెల్లడించారు

ప్రస్తుతబస్‌స్టాండువలనవేలాదిమంది విజయవాడ వస్తే 650 బస్సులు స్టాండులోకి రావటం వలన కాలం ఇరుకనిం స్థానాలవ ఆర్. టి. సి. రు. 1 కోటి నష్టపోతున్నదన్నారు.

రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ తమ్మలూరి వెంకట్రావు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ నిన్నమనేని కోటేశ్వరరావుల నేతృత్వ సలహాసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్. టి సి కి సరవరా చేసే వరిశాల ఉత్పత్తి పరిశ్రమలను ప్రారంభిస్తే టూరిస్టు అవసరాలు తీర్చటానికి బస్సులు యివ్వగలమని ఆయన హామీ యిచ్చారు.

రాష్ట్ర అపోసిషన్ అధ్యక్షులు శ్రీ ఆర్ ఎస్ మూర్తి స్వాగతం చెప్పుతూ ప్రయాణీకులు రిక్షులను యిస్తేనే సర్కిట్ బస్సులు విరిందనే తమను మంగదీస్తున్నారన్నారు

అంబాలా తిరవిలాకు రవాణాశాఖలో రెండు గంటల మాత్రమే పని జరగడం ప్రభుత్వం హామీయిస్తే అంతగొండి తనానికి స్వస్తి చెప్పగలమన్నారు.

విజయవాడలోని 70 బూస్టు బస్సులలో 24 బస్సుల సర్వీసులను రవాణా శాఖ రద్దు చేసినందున విజయవాడ సంఘం కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

ఆటో రిక్షాల ప్రదర్శన

ఆటో రిక్షాల యజమానులు, డ్రైవర్లు వెతిక్కడ ఆదేశించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ వొక్కాలరావుకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు

గోలాన్ రంగంలో తిరిగి కాల్పులు

సిరియా, ఇజ్రాయిల్ సరిహద్దు

డమాస్కస్, మార్చి 18

గోలాన్ రంగంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో, ఇజ్రాయిల్, సిరియా సాయుధ దళాల మధ్య జరిగిన పోరాటంలో నలుగురు సిరియా సైనికులు తుడిచిపోయినట్లు, 12 మంది

జూనియర్ డాక్టర్లచే రాజమల్లు ఘెరావో

హైదరాబాద్, మార్చి 17

ఆరోగ్యశాఖ మంత్రి తెన్నేటి విశ్వనాథం చేస్తున్న జూనియర్ డాక్టర్ల తొలగింపు పాయింట్రం యాక్టుకు ఘెరావో చేశారు

నిన్నటి నుండి కూడా మధ్య మంత్రి ప్రారంభించవలసివున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమావేశము జాయిదా వేసుకోవలసి వచ్చింది.

ఆరోగ్యశాఖ అధికారులేమీ లేకుండా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులను రేపు ఉదయం కలవమనేందుకు మంత్రి అంగీకరించిన తర్వాత ఘెరావోను ఉపసంహరించారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమావేశ ఆరుగురున్న ఉస్మానియా మెడికల్ కాలేజి పెద్దలు మంత్రి వచ్చిన దగ్గరనుండి, ఆయన వెళ్ళిపోయేవరకు జూనియర్ డాక్టర్లు నిరసన చేస్తూనే వున్నారు.

సమావేశంలో మంత్రి ప్రసంగించేందుకు వారు అనుమతివ్వలేదు. గందరగోళంమధ్య జూనియర్ డాక్టర్లలో ఒకరు వేదికపైకి వచ్చి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల వైఖరిని అడిగారు. జూనియర్ డాక్టర్లకు సంఘీభావం ప్రకటించినట్లే సమ్మె చేస్తున్న డాక్టర్లు నిరాహార దీక్షచేస్తున్నవారుగా అసిస్టెంట్ సర్జన్లు సమావేశ అయిన కొద్దిమాన్ని ఆయన నిలదీశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎ. గోపాలకృష్ణన్ అన్నారు సమావేశము జాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.
